విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 19, ఫిబ్రవరి 2023

నేటి నుంచి రాష్ట్రస్థాయి పోటీలు

విశాలాంధ్ర-ఉరవకొండ: నేటి నుంచి పట్టణంలోనే పోలీస్ గ్రౌండ్ లో 66వ రాష్ట్రస్థాయి సెపక్ తాక్రా పోటీలను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఈశ్వరప్ప తెలిపారు. శనివారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపీ రీజినల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అమరావతి మరియు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అనంతపురం ఆదేశాలతో రాష్ట్రస్థాయి అండర్ 14 మరియు 17 బాల బాలికల సెపక్ తక్రా పోటీలను ఈనెల 19 నుంచి 21 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి 260 మంది క్రీడాకారులు 40 మంది అఫీషియల్ 20 మంది వ్యాయామ ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు రాత్రి సమయంలో ఫ్లడ్ లైట్స్ లో కూడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.

విచ్చలవిడిగా మద్యం విక్రయాలు

పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-విడపనకల్లు: నిబంధనలకు విరుద్ధంగా కర్ణాటక ఆంధ్ర మద్యం విక్రయాలు పల్లెలు, పట్టణాలనే తేడా లేకుండా ఏరులై పారుతున్న అన్నీ తెలిసినా అటువైపు కన్నెత్తిచూడ కుండా ఎక్సైజ్ అధికారులు వ్యవహరించడం జరుగుతుందని ఆరోపణలు వినవస్తోంది. మండల పరిధిలోని చీకలగురికి గ్రామాలో బెల్టు షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు, పట్టణాలనే తేడా లేకుండా కిరాణాదుకాణంలో మద్యం ఏరులై పారుతోంది. భవననిర్మాణ కార్మికులు, కూలీలు, హెూటల్‌లు, ఇసుక రవాణా కార్మికుల కు తెల్లవారు జామునే మద్యం అందిస్తూ బెల్టు దందాను మూడు క్వార్టర్లు, ఆరు ఆఫ్‌లుగా సాగిస్తున్నారు. గతంలో వైన్ షాపుల పరిసరాలలో కొనసాగిన ఈ దందా ప్రస్తుతం గల్లీకొకటి ఏర్పాటు కావడంతో మద్యం ప్రియులు ఉదయం టీ, కాఫీల కు బదులుగా మద్యంను తాగుతూ ఎక్కడ పడితే అక్కడ పడిపోతూ గాయాల పాలవుతున్నారు. కొన్ని

ప్రాంతాలలో ప్రత్యేకంగా ఉదయం పూట వాహనాలలో తీసుకువచ్చి, ఆ ప్రాంతంలోనే ఓ కల్లు కాంపౌండ్ పరిసరాలలో పలువురు షాపులు ఏర్పాటుచేసి అందులో బెల్టుదుకాణం నడిపిస్తున్నారు. ఈ విషయం ఎక్సైజ్ అధికారులకు తెలిసినా అటు వైపు కన్నెత్తి చూడడం లేదనే ప్రజలు ఆరోపిస్తున్నారు.

నీటి సరఫరా కి అంతరాయం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం వెలిగొండ గ్రామంలో తాగునీటి సరఫరా కాకుండా కొంతమంది వ్యక్తులు నీటి సరఫరా అయ్యే పైపులు లో కీ చెత్త చెదారాన్ని వేసి మూసి వేస్తున్నారని, దీనివల్ల గ్రామంలో నీటి సరఫరా తరచూ ఆగిపోతుందని, ఈ సంఘటనలకు పాల్పడుతున్న వారిని పోలీసులు గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ వీరాంజనేయులు, వైసిపి నాయకులు నాగప్ప తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ, బుదగవి గ్రామం నుంచి వెలుగొండ కి సత్య సాయి నీటి సరఫరా అవుతుందని, వెలిగొండ గ్రామ సమీపంలో ఉన్న ట్యాంకు వద్ద కొంతమంది వ్యక్తులు జాయింట్ పైపులను తొలగించి పైపుల మధ్యలోకి టెంకాయలు, రాళ్లు తదితర వస్తువులను వేసి తిరిగి పైపులను బిగిస్తున్నారని, దీనివల్ల గ్రామంలో నీటి సరఫరా ఆగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు.

లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని రాయల చెరువులో ఉన్న లీలావతి

వృద్ధాశ్రమంలో శనివారం అన్నదానం చేసినట్లు వృద్ధాశ్రమం నిర్వాహకురాలు కృష్ణవేణి తెలిపారు. ఇండ్ల అశోక్ కుమార్ కుమార్తె కారుణ్య జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఇండ్ల అశోక్ కుమార్ కుటుంబం చల్లగా చూడాలని వృద్ధులు దీవించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

విశాలాంధ్ర-బెలుగుప్ప: కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న యువకుడు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. బెలుగుప్ప మండలం గుండ్లపల్లి సమీపంలో శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుమ్మగట్ట మండలం గోనభావికి చెందిన మనోజ్(19) దుర్మరణం పాలయ్యాడు. తన స్వగ్రామం నుంచి కళ్యాణదుర్గంకు ద్విచక్ర వాహనంలో వస్తుండగా ఎదురుగా వస్తున్న స్కార్పియో కారు ఢీ కొట్టినట్లు ప్రత్యక్ష సాక్షి తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు రోడ్డుకు పది అడుగుల దూరంగా మనోజ్ కుమార్‌ను కారు ఈడ్చుకెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. మనోజ్ కుమార్ కుటుంబ సభ్యులకు సంఘటన వివరాలు తెలిసిన వెంటనే కళ్యాణదుర్గం ఆసుపత్రికి వచ్చి కన్నీరు మున్నీరుగా విలపించారు.

యువతకు ఉచిత ఎస్సై మోడల్ పరీక్ష

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: నిరుద్యోగ యువతకు ఉచిత పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ నమూనా పరీక్ష బృహత్తరమైన అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సీపీఐ అనుబంధం ఎఐవైఎఫ్ నగర కార్యదర్శి మోహన్ కృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని 2 వ రోడ్డు స్టడీ పార్క్ లో యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మోడల్ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ కృష్ణ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన అనంతపురం జిల్లాలో వేలాది మంది నిరుద్యోగులు ఆర్థిక ఇబ్బందులతో పోటీ పరీక్షల కోసం కోచింగ్ సెంటర్లకు వెళ్ళలేని శిక్షణ పొందలేని పరిస్థితి ఉందన్నారు. అనేక మంది పేద, మధ్యతరగతి నిరుద్యోగులు స్టడీ పార్కుల్లో చదువుకుంటూ ఏళ్ల తరబడి కానిస్టేబుల్, ఎస్సై ఇతర ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షల కోసం చదువుకుంటున్నారన్నారు. ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో యువత భవిషత్ కోసం నిర్వహిస్తున్న ఉచిత మోడల్ పరీక్ష నిరుద్యోగులకు ఎంతగానో ఉపయోగపడిందిని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నగర ఉపాధ్యక్షులు శ్రీకాంత్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్లు ఈ కేవైసీ చేయించుకోవాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ సబ్ ట్రెజరీ కార్యాలయము నుంచి పెన్షన్ పొందుతున్న పెన్షనర్లు అందరూ కూడా ఈ కేవైసీ ని తప్పనిసరిగా,తొందరగా చేసుకోవాలని పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు కె. క్రిష్టప్ప తెలిపారు. శనివారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిఎఫ్ఎంఎస్ నెంబర్ తో మొబైల్ నెంబర్ లింక్ కాకున్నా మొబైల్ నెంబర్ తప్పుగా ఉన్న ఎస్ టి ఓ కార్యాలయం నందు సరిచేసుకోవాలన్నారు. అలాగే ఆధార్ నెంబర్ తో మొబైల్ నెంబర్ లింక్ కానట్లయితే పోస్ట్ ఆఫీస్ నందు లింక్ చేసుకోవాలన్నారు ఈ కేవైసీ ని విశ్రాంతి ఉద్యోగుల భవనమునందు, అలాగే ఎస్ టి ఓ కార్యాలయం ముందు ఉచితంగా చేయబడినని పేర్కొన్నారు. పెన్షనర్లు అందరూ కూడా తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. దీనిపై ఎవరికైనా సందేహాలు అనుమానాలు ఉంటే విశ్రాంతి భవనంలో తెలుసుకోవాలన్నారు.

పల్లకి సేవలో నరసింహస్వామి

విశాలాంధ్ర-ఉరవకొండ: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉరవకొండ మండలం పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం స్వామి వారి పల్లకి సేవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం శ్రీదేవి,భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అలంకరించి పల్లకీలో మేళతాళాల మధ్య ఆలయం చుట్టూ ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విజయ్ కుమార్, ఆలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్ల పరిశీలన

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: కడప- అనంతపురం- కర్నూలు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ మరియు అనంతపురం స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా సంబంధిత అధికారులను రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ కేతన్ గార్గ్,ఐఏఎస్ ఆదేశించారు. శనివారం ఉదయం స్థానిక జేఎన్టీయూలో కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కడప- అనంతపురం- కర్నూలు జిల్లాల పట్టభద్రుల,ఉపాధ్యాయ మరియు అనంతపురం స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ బాక్స్ లు భద్రత, స్ట్రాంగ్ రూమ్ ఎంపిక మరియు ఓట్ల లెక్కింపుకు అవసరమయ్యే గదులు, అక్కడ వసతుల ఏర్పాట్లు, బ్యారికేడింగ్ తదితర అంశాలపై ఆయన అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఎన్నికలకు సంబంధించి మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ , దానికి తగిన ఏర్పాట్లు వెహికల్ పార్కింగ్ కు సంబంధించి, స్థల పరిశీలన చేసి సరైన బారికేట్లతో ఏర్పాట్లు చేపట్టాలని పోలీసు వారిని ఆదేశించారు. అదేవిధంగా స్ట్రాంగ్ రూమ్ నందు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి సీసీ కెమెరాలు ఎల్లవేళలా కౌంటింగ్ పూర్తయ్యే వరకు పర్యవేక్షణలో ఉంచాలని వీడియోగ్రఫీ ని కూడా ఏర్పాటు చేయాలని తెలిపారు. కౌంటింగ్ హాల్లో సరైన క్రమంలో టేబుల్స్, ఫెన్సింగ్, రెండు వైపులా రాకపోకలు ఉండేలా ఏర్పాటు చేయాలని, చీఫ్ ఎలక్షన్ కమిషన్

జారీ చేసిన సూచనలు మేరకు కౌంటింగ్ సక్రమంగా జరపాలని సంబంధిత అధికారులకు తెలిపారు. కౌంటింగ్ కేంద్రముల బందోబస్తు మరియు గార్డ్ మరియు వెహికల్ పార్కింగ్ విషయము పోలీసు అధికారులతో చర్చించారు. దానితో పాటుగా రెవెన్యూ అధికారులకు కౌంటింగ్ కేంద్రములకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తగిన చర్యలు గైకొనవలసినదిగా ఆదేశించారు. జేఎన్టీయూలో కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ కు లేఖను పంపాల్సిందిగా డి ఆర్ ఓ కు సూచించారు. ఈకార్యక్రమంలో డి ఆర్ ఓ గాయత్రి దేవి, అనంతపురము రెవెన్యూ డివిజినల్ అధికారి మధుసూదన్, జేఎన్టీయూ ప్రొఫెసర్ చంద్రమోహన్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ ఓబుల్ రెడ్డి,ఈఈ ప్రసాద్ రెడ్డి, డిఈ బాల కాటమయ్య, నోడల్ అధికారులు నాగేశ్వర్ రెడ్డి ,హరికుమార్ ,స్థానిక తహశీల్దార్ శ్రీధర్ మూర్తి, పోలీసు అధికారులు, పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి దిశగా అడుగులు

విశాలాంధ్ర-విడపనకల్లు: పాల్తూరు గ్రామపంచాయతీ గాజుల మల్లాపురం మరియు పాల్తూరు గ్రామ ప్రజలు, పెద్దలు, రెండు సంవత్సరాల కాలం పూర్తి అయినందుకు పాలకమండలి రెండు సంవత్సరాలు పూర్తి చేసి మూడవ సంవత్సరంలోకి అడుగుతున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ పంచాయతీ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతున్నాను. భవిష్యత్తులో కాలమందు పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని గ్రామ ప్రజలను కోరుకుంటు గ్రామ సర్పంచ్ ఎస్ బ్యాలారాణీ గ్రామ ప్రజలకు, అధికారులకు ప్రజాప్రతినిధులకు సచివాలయం సిబ్బంది కి.శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

పారిశుద్ధ్య పనులు నిర్వహణ

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని పాల్తూరు గ్రామంలో శివరాత్రి సందర్భంగా జరగబోయే సుంకల పార్వతి దేవి రథోత్సవం సందర్భంగా శనివారం సర్పంచ్ బ్యాలారాణి రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో శివాలయం దగ్గర, మెయిన్ బజార్ మరియు పలు కాలనీలో రోడ్లు ,దిబ్బలు, డ్రైనేజ్ కాలువలను, జెసిపి ద్వారా శుభ్రపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నల్ల సుంకన్న, డిష్ వెంకటేష్, దాసరి వెంకటేష్, శంకర్ ,శాఖమ్మ గారి సుంకప్ప, సున్నం రాముడు, రాజశేఖర్ పాల్గొన్నారు.

చాకలి మోహన్ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: శింగనమల మండలానికి చెందిన వెల్డర్ చాకలి మోహన్ ఓ ఇంటిలో వెల్డింగ్ పని చేస్తుండగా విద్యుత్ షాక్ కు గురై మృతి చెందినట్లు సీపీఐ అనుబంధం ఏపి చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లింగమయ్య పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చాకలి మోహన్ మృత దేహానికి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబానికి లింగమయ్య తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా లింగమయ్య మాట్లాడుతూ శింగనమల పట్టణానికి చెందిన 26 ఏళ్ళ చాకలి మోహన్ వెల్డింగ్ పని చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకునే వాడని గుర్తు చేశారు. చాకలి మోహన్ కు భార్య, కుమారుడు,కుమార్తె ఉన్నారన్నారు. అతి చిన్న వయసులోనే చాకాలి మోహన్ చనిపోవడంతో ఆయనపై ఆధారపడిన కుటుంబానికి ఆదరువు లేకుండా పోయిందని ప్రభుత్వ పెద్దలు యోచించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చాకలి మోహన్ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకోవాలని వారు రోడ్డున పడకుండా రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా

ఉపాధ్యక్షుడు నాగప్ప, మధు తదితరులు పాల్గొన్నారు.

వైవి రావు మృతి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్‌కు తీరని లోటు

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: ఏపీ ఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వైవి రావ్ గత రా రాత్రి 11 గం ల సమయంలో విజయవాడ లోని ఆయన స్వగృహంలో మరణించారు. ఈ నేపధ్యంలో ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఎఐటియుసి నాయకులు నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ ప్రధాన కార్యాలయంలో ఎఐటియుసి నాయకులు కామ్రేడ్ వైవి రావ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు,ఎఐటియుసి రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు వై వి రావ్ హఠాన్మరణం ఉద్యోగులు, కార్మికుల ఉద్యమానికి తీరనిలోటన్నారు. ఉద్యోగుల పీఆర్సీ కోసం జరిగిన ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారన్నారని గుర్తు చేశారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ లో నగర స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకూ ఎదిగారని ఆయన నిజాయితీ నిబద్ధతలకు మారుపేరుగా నిలిచారన్నారు. ఆయన చనిపోవడానికి 2 గం ల ముందు కూడా ఉద్యోగుల సమస్యలపై ప్రముఖ టివి ఛానల్లో మాట్లాడారని చెప్పుకొచ్చారు. కామ్రేడ్ వైవి రావ్ ను భౌతికంగా కోల్పోవడం

అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. అనంతరం వారి కుంటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పుట్టపర్తి సత్యసాయి జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్,ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,కార్యనిర్వాహక అధ్యక్షుడు కృష్ణుడు, ఉపాధ్యక్షుడు రాజు, ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ ప్రధాన కార్యదర్శి ఖాన్,నాయకులు కొండయ్య, నాగరాజు, రామకృష్ణ రెడ్డి,శీనా, ఎఐటియుసి నగర నాయకులు హరికృష్ణ,శివకృష్ణ పాల్గొన్నారు.

శివరాత్రి వేడకలు...

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని హెచ్.సిద్ధాపురం గ్రామ సమీపాన ఉన్న అతిపురాతనమైన కొండల్లో వెలసిన గవిసిద్ధేశ్వర ఆలయంలో గవిసిద్ధేశ్వరునికి శనివారం మహాశివరాత్రిని పురష్కరించుకుని ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయాన్నే సుప్రభాతసేవ, గంగపూజ, ఆకుపూజ, పుష్పఅలంకరణ, వస్త్ర అలంకరణ, మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగం తదితర పూజలు నిర్వహించారు.

విడపనకల్లు: మండలలోని పాల్తూరు, ఉండబండ, వెల్పమడగు, హావళిగి, విడపనకల్లు, గడేకల్ గ్రామంలో ఉన్న శివాలయ రామలింగేశ్వర స్వామి దేవాలయల్లో శనివారం తెల్లవారుజామున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. శివరాత్రి పర్వదినం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు.

గుంతకల్లు : మహా శివరాత్రి పండుగ రోజు శివుని అవతరణ దినోత్సవం సందర్భంగా శనివారం ప్రజపిత బ్రహ్మ కుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో ఉదయం జరిగిన కార్యమానికి ముఖ్య అతిథి గా గుంతకల్ రెవెన్యూ డివిజన్ అధికారి రవీంద్ర శివ ధ్వజ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆర్ డి ఓ రవీంద్ర మాట్లాడుతూ మనుషుల లోని చెడు గుణాలు పరివర్తన చేసుకుని దైవీ గుణాల ధారణ కోసం బ్రహ్మ కుమారీ ఆశ్రమం లో ఇవ్వ బడుతున్న ఆధ్యాత్మిక శిక్షణ ప్రతి ఒక్కరూ ఆచరించ వలసిన అవసరం ఉందని అన్నారు. బి.కె. శకుంతల మాట్లాడుతూ కలియుగ అంత సమయంలో యావత్ ప్రపంచం అజ్ఞాన అంధకారం లో ఉండి అంతు లేని రోగాలు, దుఃఖము అశాంతి ప్రబలినపుడు శివుడు భూమి పై అవతరించి సర్వ మానవాళికి ముక్తి జీవన్ముక్తి ని ప్రసాదించిన రోజునే మనం శివ రాత్రి పండుగ గా అచరిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం పంచ శివ లింగాల మెరవణి ప్రారంభించారు. పట్టణ వీధుల గుండా శాంతి యాత్రను బ్రహ్మ కుమారీలు రాజయోగిని శకుంతల,పార్వతి,గిరిజ లు నిర్వహించారు.

కణేకల్లు: మండలలోని మేజర్ పంచాయతీ కనేకల్ లో ఉన్న శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయల్లో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించడం శనివారం తెల్లవారుజామున వినాయక స్వామి పూజ, ఉమామహేశ్వర పూజ, రుద్రాభిషేకం, పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. శివరాత్రి పర్వదినం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో మెలగాలని ఆరోగ్యాంగ ఉండాలని, ప్రతి ఒక్కరూ మహాశివరాత్రి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భక్తి భావం తోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తాదులు పాల్గొన్నారు..

రాప్తాడు: మండలంలోని పలు గ్రామాల్లో వెలసిన శైవ క్షేత్రాల్లో శివరాత్రి వేడుకలను భక్తులు, ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఉన్న శ్రీశ్రీశ్రీ ఇటుకలపల్లయ్య స్వామి దేవస్థానం వద్ద ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా వెలిసిన దేవాలయాల్లో సంస్కృతి సాంప్రదాయాలకనుగుణంగా పూజలు చేశారు.

ప్రభుత్వ పాలన చేతకానితనానికి నిదర్శనం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: చీకటి జీవోలతో ప్రభుత్వ పరిపాలన చేతకాక జీవోలను గంటలలో మార్చి చేతకానితనానికి నిదర్శంగా ప్రభుత్వ పరిపాలన ఉందని రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి ధ్వజమెత్తారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిబంధనలతో కూడిన వినతి పత్రం అందజేసి వారు మాట్లాడుతూ న్యాయపరమైన ప్రజా అవసరాల కోసం నిరసన తెలియజేస్తే 30 యాక్ట్ అమలు చేయడం ముఖ్యమంత్రి బుద్ధి లేనితనానికి నిదర్శనమని, అనపర్తి లో జగన్మోహన్ రెడ్డి పోలీసు నోట్లో పెట్టుకుని జెడ్ కేటగిరి ఉన్న ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు వాహనాలు అనుమతి ఇవ్వకపోవడం, నాయకులు కార్యకర్తలు పోకుండా బస్సులను లారీలను అడ్డుపెట్టడం సమంజసమా అని ప్రశ్నించారు. నాయకులు మోరేపల్లి మల్లికార్జున, యువనేత మారుతి చౌదరి, పాల్గొన్నారు.

రాయదుర్గం టౌన్: తూర్పు గోదావరి జిల్లాలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను పోలీసులు అడ్డుకోవడం, కార్యకర్తలపై లాఠీ చార్జ్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం సాయంత్రం అంబెద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి, వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఇనాయత్, రాష్ట్ర ఎస్సి సెల్ ఆనంద్, జిల్లా ఏసీ సెల్ ఉపాధ్యక్షుడు మల్లి, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు జమీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం,మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బంగి శంకర్, బుదూరు తిప్పేస్వామి, పోరాళ్ల ధనర్జున,వేణు, వై. వెంకటేశులు, కరెన్న, నాయకులు తిప్పేస్వామి, ఎల్లప్ప,గఫూర్, ఖలందర్, నాగరాజు నాయక్, నాగరాజు,ఆటో మల్లెషి, బంజోబ యువత రమేష్, సత్తి,ప్రవీణ్, ఐటీడీపీ రవిచంద్ర , పైతోట శీనా తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బలభద్రపురంలో చంద్రబాబు సభను పోలీసులు అడ్డుకోవడంపై శనివారం ఉరవకొండలో టీడీపీ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అమల్లో ఉందంటూ చంద్రబాబు సభలను అడ్డుకోవడం ప్రభుత్వ అరాచకత్వానికి, నిరంకుశత్వానికి అద్దం పడుతోందని తెలిపారు. దేశంలో ఎక్కడాలేని ఆంక్షలు ఆంధ్రప్రదేశ్ లోనే పెట్టడం జగన్ ఫ్యూడలిజానికి అద్దంపడుతున్నాయని విమర్శించారు. వివిధ మండలాలకి చెందిన టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కసాపురంలో నిత్య అన్నదానం...

విశాలాంధ్ర-గుంతకల్లు : పుణ్యక్షేత్రమైన కసాపురంలో నూతనంగా లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం నిర్మాణంలో భాగంగా శనివారం మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా టిపిఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు తలారి పరుశురాముడు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు గుంతకల్ ఆర్డీవో రవీంద్రబాబు చేతుల మీదుగా భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రవీంద్ర మాట్లాడుతూ టిపిఆర్ ట్రస్ట్ ద్వారా అనేక మానవ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. లాయర్ గురు ప్రసాద్, ఆడిటర్ అక్షయ్, తలారి శకుంతలమ్మ, రామ్ చరణ్ తేజ్, మల్లికార్జున స్వామి, సత్య, ఇంజనీర్ రాజశేఖర్, ఆటో రాము, సరోజ, వాణి, శివరత్న, రాము, రవి, హనుమప్ప ,నాగప్ప పాల్గొన్నారు.

ఘనంగా కర్ణాటక బ్యాంక్ వంద సంవత్సరాల వేడుకలు

విశాలాంధ్ర - అగళి: కర్ణాటక బ్యాంక్ నెలకొల్పివంద సంవత్సరాలు పూర్తి కావడంతో బ్యాంక్ అధికారులు శనివారం ఘనంగా వంద సంవత్సరాల వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని మంగళూరు నగరంలో మొట్టమొదటిగా 1923 సంవత్సరంలో కర్ణాటక బ్యాంక్ ప్రధాన కేంద్రంగా స్థాపించారు.నేటికీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని దేశవ్యాప్తంగా 1924 బ్రాంచులకు పైగా ఏర్పాటు చేసుకున్నారు.స్థానిక కర్ణాటక బ్యాంక్ లో శనివారం బ్యాంక్ మేనేజర్ శ్రీహరికృష్ణ సమక్షంలో బ్యాంకు కార్యాలయాన్ని వివిధ పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి జ్యోతులను వెలిగించి స్వీట్లు పంచి పెట్టారు. జడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ అగలిలో కర్ణాటక బ్యాంక్ ప్రారంభించి దాదాపు 46 సంవత్సరాల అయిందని బ్యాంకు ప్రారంభించినప్పటి నుంచి రైతులకు ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తుందని విరివిగా రుణాల అందించి అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందన్నారు. జడ్పీటీసీ వి.ఉమేష్, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ బిదురమ్మ చంద్రప్ప, వక్కలిగా కార్పొరేషన్ చైర్మెన్ డాక్టర్ దేవరాజు, ఇనగలూరు గ్రామ సర్పంచు నటరాజు, బ్యాంక్ మేనేజర్ శ్రీహరికృష్ణ, అసిస్టెంట్ మేనేజర్ సుదర్శన్ బాబు, ఫీల్డ్ ఆఫీసర్ గంగాధర్, చంద్రశేఖర్, రాజన్న, శివశంకర్, బాస్కర్, పునీత్, త్యాగరాజు, ఫణికుమార్, డాక్టర్ గోవిందరాజు, కరియన్న, భూతరాజు పాల్గొన్నారు.

పేదల కోసం అన్నక్యాంటీన్

విశాలాంధ్ర-పెనుకొండ: నగర పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ కూడలి నందు ఏడవ రోజు కూడా అన్న క్యాంటీన్ కు ఆదరణ పెరుగుతుంది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సవితమ్మ తన సొంత ఖర్చులతో పేదలకు ఆకలిని తీరుస్తూ ఎంతోమంది కార్మికుల, కర్షకులు, బీదల కోసం కడుపు నింపాలన ఉద్దేశంతో అన్నా క్యాంటీన్ ప్రారంభించామని, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ చెప్పిన విధంగా పట్టెడు అన్నం పెట్టగలిగిన నాడే దేశానికి నిజమైన స్వాతంత్రం అంటూ రెండు రూపాయలకు కిలో బియ్యం పథకంతో ప్రారంభించి ఎన్టీఆర్ అమలు చేసిన ఎన్నో సంక్షేమ పథకాలు దేశంలో సంక్షేమ పాలనకు బీజం వేశాయి. తెలుగుదేశం ప్రభుత్వం అన్నా క్యాంటీన్లకు స్ఫూర్తి ఈ వాక్యమే. అన్నా క్యాంటీన్ వద్ద 5 రూపాయలకే భోజనం ఏర్పాటుచేసినామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిష్టప్ప, బాబుల్ రెడ్డి,నంజుండా, సానిపల్లి గ్రామకమిటీ అధ్యక్షుడు వెంకటేష్, శివ నాయక్ పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామ సమీపంలోనే పొలాల్లో పేకాట ఆడుతున్నారని పోలీసులకు సమాచారం రావడంతో శనివారం దాడులు నిర్వహించారు. ఇందులో నలుగురిని అరెస్టు చేసి రూ.3,750 నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్సై లింగన్న తెలిపారు. లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వారు ముగ్గురు, పుట్టపర్తి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఒకరు ఉన్నారన్నారు. వీరి పైన కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచడం జరిగిందన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి : మండల పరిధిలోని మేడాపురం గ్రామంలోని చౌడేశ్వరి వీధిలో పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ చొరవతో తాగునీటి సమస్య తీరింది. గత నెల రోజులుగా తాగునీటి సమస్యతో ఆ ప్రాంత వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉండేవారు. గ్రామంలో పలుచోట్ల రక్షిత మంచినీటి పథకాలు ఉన్న అప్పుడప్పుడు సాంకేతిక కారణాలవల్ల తాగునీటి సమస్య తలెత్తుతూ ఉండేది. పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్‌ను స్థానికులు కలిసి పరిస్థితిని వివరించారు. దీంతో స్పందించిన కార్యదర్శి పంచాయతీ తీర్మానం ద్వారా బిల్లు చేయిస్తానని, అంతవరకు స్థానికులే ఎవరైనా ఒకరు పెట్టుబడి పెట్టి మోటర్ ను కొనుగోలు చేసి అమర్చుకోవాలని సూచించారు. కార్యదర్శి హామీతో స్థానికులు కొత్త మోటర్ ను కొనుగోలు చేసుకుని అమర్చుకోవడంతో నీటి సమస్య తీరింది.

గృహసారథులు, కన్వీనర్లు పార్టీకి పట్టుకొమ్మలు

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా మండల పరిధి నారా నాగెపల్లి లో మూడు సచివాలయ గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు శిక్షణ తరగతుల ముఖ్యఅతిథిగా పెనుగొండ ఎమ్మెల్యే సత్య సాయి జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు మాల గుండ్ల శంకర్ నారాయణ గృహసారతుల కన్వీనర్ల నిధి విధానాలు తెలియజేసి మీరు పార్టీకి పట్టుకొమ్మలు, పార్టీ ఘన విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇదే సందర్భంగా కియో అనుబంధ కంపెనీవిదులు నిర్వహిస్తూ కార్యకర్త మహ్మద్ రఫీ కాలువిరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యే పరామర్శించి ఆర్థికసాయం అందించారు. డీలర్ మహేశ్వర రెడ్డి భార్య గుండెకుశస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా ఆమెను పరామర్శించారు. ఎంపీపీ చంద్ర శేఖర్, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ బి నారాయణ రెడ్డి, కన్వీనర్ తిమ్మయ్య, స్థానిక సర్పంచ్ నాగార్జున, మండల సచివాలయ సమన్వయకర్త రవిశేఖర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

పట్టణ పురవీధులలో పెద్దమ్మ తల్లి ఊరేగింపు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ఎర్రగుంటలో గల ఎల్సికేపురంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఉత్సవ ,బోనాల వేడుకలు ఈనెల 17వ తేదీ నుండి 21వ తేదీ వరకు అనగా నాలుగు రోజులు పాటు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రెండవ రోజు శనివారం పెద్దమ్మ తల్లికి పూజారి పెద్దన్న దాతలు, భక్తాదులు, పెద్దలు ఇచ్చిన వివిధ పూలను అలంకరిస్తూ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం పెద్దమ్మతల్లిని ప్రత్యేకమైన పల్లీకల్లో ఆశీనులు చేసి, పట్టణ పురవీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు, పెద్దలు పాల్గొన్నారు.

తెలుగు జాతికి గుర్తింపు తెచ్చిన ఎన్టీఆర్

విశాలాంధ్ర-పుట్టపర్తి: తెలుగు జాతికి తెలుగు భాషకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత ఎన్ టి రామారావు దేనని టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు. శనివారం పట్టణంలోని తన కార్యాలయంలో టిడిపి నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్వరలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు జరుపుకోనున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం 100 రూపాయల నాణెంపై ఎన్టీఆర్ బొమ్మ ముద్రించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కేంద్రానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఐటీడీపీ నియోజ కవర్గ అధ్యక్షుడు కొత్తపల్లి జయప్రకాష్, నాయకులు బేకరీ నాయుడు, మల్లికార్జున, వెంకట రాముడు, వెంకటేష్, ఆంజనేయులు, పాపా రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

లో వోల్టేజి సమస్య పరిష్కరించండి

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని కొమరేపల్లి ఆలూడి రావూడి గ్రామ పరిధిలో నెలకొన్న లో వోల్టేజీ సమస్యను తీర్చాలని కోరుతూ శనివారం మదూడి సబ్ స్టేషన్ ముందు రైతులు ధర్నా చేపట్టారు. వ్యవసాయ బోర్లకు నిరంతరంగా పగటిపూట 9 గంటలు కరెంటు ఇస్తామని చెబుతున్న ప్రభుత్వం గత వారం రోజులుగా రెండు మూడు గంటలు కూడా సరిగ్గా ఇవ్వడం లేదని, దీంతో తాము సాగు చేసిన పంటలు నిలువునా ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో ఖరీఫ్ లో సాగుచేసిన పంటలు అతివృష్టి కారణంగా పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయామని, కనీసం బోరు బావుల కింద రబీ లో నైనా పంటలు సాగు చేసి ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెకుదామన్న ఆశలు అడి ఆశలు అయ్యాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఉమేష్, ఎంపీపీ రేణుక కామరాజు లు రైతులకు మద్దతుగా ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏ ఈ శ్రీనివాస్ బాబుచౌదరి సంఘటన స్థలాన్ని చేరుకొని రైతుల సమస్యలు అడిగి తెలుసుకుని, లో వోల్టేజి సమస్య నివరణాకు రామనపల్లి గ్రామం దగ్గర నూతన సబ్ స్టేషన్ నిర్మాణా పనులు జరుగుతున్నాయని, మార్చిలోపు పూర్తి చేయదానికి కృషి చేస్తున్నామన్నారు.

టీడీపీ సభను అడ్డుకోవడం దుర్మార్గం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పర్యటనను అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని తెలుపుతూ నల్ల బ్యాడ్జీలతో టిడిపి నాయకులు శనివారం నిరసన తెలుపుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. పోతుకుంట లక్ష్మన్న, కృష్ణాపురం జమీర్ అహ్మద్, పటాన్ బాబు ఖాన్ ,మారుతి స్వామి, వరదరాజులు, గోశాల శ్రీరాములు చీమల రామాంజి, చీమల నాగరాజు, బిరే శీనా తదితరులు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అంబేద్కర్ విగ్రహంకు వినతి పత్రాన్ని సమర్పించి వైసిపి ప్రభుత్వం పోలీసుల చర్యలను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, మాజీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు అమర దండు ఓబులేసు, టిడిపి పవన్ శంకర్, నామద్దల మాజీ సర్పంచ్ కిష్టప్ప, కాన శివారెడ్డి, హరినాథ్ రెడ్డి, గార్లదిన్నె భాస్కర్, నియోజకవర్గం టిఎంఎస్ఎఫ్ అధ్యక్షులు భార్గవ గౌడు, సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు శంకర్ లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుకొండ: పెనుకొండ పట్టణము నందు శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. వెంకట్ రాముడు, పట్టణ అధ్యక్షుడు రవిశంకర్, రాష్ట్ర హుజూర్ లాఖాన్, రామలింగ, సాయి ప్రసాద్, రియాజ్, వాజిద్, వలీ పీర్, షౌకత్, సయ్యద్, పెద్దన్న, ఆంద్రూస్, చంద్ర, ఆవుల నరేంద్ర, చంద్రమౌళి , నంజుండ, ఖాదిర్, నాగరాజు, వెంకటేష్, నజీర్, వడ్డె నాగప్ప, పోతిరెడ్డి, శివ,టెంకాయల ఫారుక్, హర్షద్ అలీ, షమున్, నాగరాజు, నారాయణ, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ: పట్టణములోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం తెలుగుదేశం పార్టీ



రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు తూర్పుగోదావరి జిల్లా అనపర్తి లో సభకు అనుమతి తీసుకున్నాక కూడా అడ్డుకోవడం చూస్తుంటే రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం అనేది ఉందా, వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అమలు చేస్తున్నారా అని అనుమానాలు కలుగుతున్నాయని, రక్షణ కల్పించాల్సిన పోలీసులే అడుకోవడం దుర్మార్గం. మాధవ నాయుడు, గుట్టూరు మాజీ సర్పంచ్ లు సూర్యనారాయణ, గయప్ప, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు , త్రివేంద్ర , దాదు మంజు ,నాగార్జున, పాల్గొన్నారు.

కదిరి: టిడిపి సభలను అడ్డుకోవడం ప్రభుత్వ నిరంకుశత్వానికి అద్దం పడుతుంది తెలుగు దేశం పార్టీ నాయకులు తెలిపారు. నిన్నటి రోజున తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అనపర్తి పర్యటనను అడ్డుకున్న పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తూ అడ్డుకోవడాన్ని నివసిస్తూ కదిరి టిడిపి మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జి ,కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి, నల్ల బ్యాండ్లు ధరించి వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టిడిపి నాయకులు మనోహర్ నాయుడు, రెడ్డి బాషా,సులేమాన్,తాహిర్, భాష తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు వెళితే భవిష్యత్తు బంగారు బాట అవుతుందని ఎస్కే యూనివర్సిటీ ప్రొఫెసర్ మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నాగులూరు లోగల రూపా రాజా పిసిఎన్ఆర్ పాఠశాల 15వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పదవ తరగతి స్థాయి అనేది విద్యా దశలో మొట్టమొదటి దశ అని, ఇక్కడే అనుకున్న మార్కులు సాధిస్తే, భవిష్యత్తులో విద్య అనుకూలంగా లభిస్తుందని తెలిపారు. ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ సురేష్ కుమార్, పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్, డైరెక్టర్లు రూపా రాజాకృష్ణ ,జగదీష్, కరెస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ శైలజ రెడ్డి, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలో జరిగిన మూడు రోడ్డు ప్రమాదాలలో ముగ్గురు తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. గుత్తి వారి పల్లి గ్రామానికి చెందిన ఆదినారాయణ (45) అను వ్యక్తి తన ద్విచక్ర వాహనంలో స్వగ్రామానికి గోరంట్ల నుండి వెళ్తుండగా చింతలపల్లి క్రాస్ వద్దకు వెళ్లగానే కారు ఢీకొనడంతో కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే గోరింట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం 108 వాహనంలో హిందూపురం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అదేవిధంగా పలగలపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ (46) మన వ్యక్తి నేసి వాళ్ళ పల్లి వద్ద అదుపుతప్పి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి, అలాగే వానవోలు గ్రామానికి చెందిన డ్రైవర్ గంగాధర్ హిందూపురం నుండి గోరంట్లకు ద్విచక్ర వాహనంలో వస్తుండగా పాలసముద్రం క్రాస్ వద్దకు రాగానే ఆటోను తప్పించిపోయి కిందపడడంతో గాయపడ్డాడు.

వై.వి రావు మృతి యూనియన్‌కు తీరని లోటు

విశాలాంధ్ర-కదిరి: ఏపీ ఎస్ పి టి డి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు,ఏపీ అమరావతి జేఏసీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వై వి రావు మృతి ఎంప్లాయిస్ యూనియన్ కు తీరని లోటని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. శనివారం కదిరి డిపో ఆవరణంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్యారేజ్ కార్యదర్శి రవి, నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ జిలాన్ ఖాన్, కోశాధికారి హరికుమార్, రెడ్డి, గంగాధర్,ఇమామ్ కాసిం,ఎం జె రెడ్డి,సిద్ధారెడ్డి ,ఆచారి,భాష పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని శివానగర్లో శనివారం పురాతమైన బచ్చు నాగంపల్లి కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో నూతన రథోత్సవము శనివారం అంగరంగ వైభవంగా జరిగింది.కమిటీ సభ్యులు, దాతలు, భక్తాదులు నడుమ అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. శివపార్వతులను ప్రత్యేకంగా అలంకరించి నూతన రథముపై ఆశీస్సులు చేశారు. తెల్లవారుజామున 5 గంటల నుంచి పార్వతీ పరమేశ్వర కళ్యాణోత్సవమును ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. పూజల అనంతరం మడుగు తేరును లాగుతూ మధ్యాహ్నం వరకు ఆలయం వద్దనే నూతన రథాన్ని ఉంచి భక్తాదుల దర్శనం కోసం ఏర్పాటు చేశారు. స్థానికంగా కాకుండా, వేలాదిమంది భక్తాదులు వివిధ మండలాల నుంచి జిల్లాల నుండి తరలివచ్చి పూజలు చేపట్టారు. తదుపరి మధ్యాహ్నం రథోత్సవాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి దంపతులు లాగి ప్రారంభించారు. ఈ రథోత్సవ లో మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల, వైస్ చైర్మన్లు పెనుజూరు నాగరాజు, భాగ్యలక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు భక్తాదులు రతాన్ని లాగుతూ ముందుకు ముందుకు కదిలించారు. కడువైభవంగా శ్రీ కాశీ విశ్వనాథ స్వామి రథోత్సవం జరిగింది. మొట్టమొదటిసారి ఈ రథోత్సవం జరగడం పట్ల పట్టణ ప్రజలు, ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని వ్యక్తం చేసి, తమ భక్తిని చాటుకున్నారు. రథం లాగుటలో హరినామ స్మరణ మారుమోగింది. వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తును కూడా ఏర్పాటు చేసి భక్తాదులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలను పోలీసులు అందించారు. ఆలయ కమిటీ వారు కూడా వాలంటీర్లను ఏర్పాటు చేసి, శివుని దర్శించదానికి క్యూ లైన్ లో అందరిని వరుసగా పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గోపీనాథ్, కమిటీ సభ్యులు గోవిందరాజులు, గుర్రం రాజేంద్ర, కౌన్సిలర్ జయరామిరెడ్డి తో పాటు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ కౌన్సిలర్ ఉడుముల రామచంద్ర, నాయకులు కేశవరెడ్డి, భాస్కర్ రెడ్డి, పట్టణ వార్డు కౌన్సిలర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు భక్తాదులు, వేలాదిమంది భక్తాదులు, ప్రజలు స్వామివారి ను దర్శించుకున్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని వెంకటగిరి పాల్యంకు చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త ఎల్లప్ప(35)శనివారం విద్యుత్ ఘాతం తో మృతి చెందారు. విషయం తెలుసుకుని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ వద్దకు చేరుకొని ఎల్లప్ప మృతదేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనసభ్యులు మాలగుండ్ల శంకర నారాయణ. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ సంఘటనపై కియా పోలీస్ స్టేషన్లో నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మృతునికి నివాళులర్పించిన స్థానిక సర్పంచ్ ఆదినారాయణ మరియు మండల పరిషత్ అధ్యక్షులు గీత రామ్మోహన్ రెడ్డి, అగ్రి చైర్మన్ కొండలరాయుడు, కన్వీనర్ బాబు, ఎస్ఎంసి చైర్మన్ గంగాధర్ నాయక్, శ్యామ్ నాయక్, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా మహాశివరాత్రి వేడుకలు

విశాలాంధ్ర-బుక్కపట్నం: మహాశివరాత్రి పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని పురాతనమైన శివాలయం నందు తెల్లవారుజామునే స్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. పరమశివుని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

చిలమత్తూరు: మండల పరిధిలోని శివ క్షేత్రాలు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఈ సందర్భంగా బ్రహ్మేశ్వరం పల్లి, కొర్లకుంట, కోడూరు, కొడికొండ, సోమగట్ట, చిలమత్తూరు గ్రామాలలో శైవ క్షేత్రాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించి, స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో, ఆభరణాలతో, పట్టు వస్త్రాలతో చూడముచ్చటగా అలంకరించారు.

ధర్మవరంటౌన్: పట్టణంలోని పలు దేవాలయాల్లో శనివారం మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు దాతలు భక్తాదుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. శివనామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి. ఇందులో భాగంగా పట్టణంలోని పుట్టపర్తి రోడ్డు కాశీ విశ్వనాథ స్వామి (శివకేశవ గుడి) కీర్తిశేషులు అరిగెల పోతన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో శివునికి ప్రత్యేకంగా పూజలు అభిషేకాలు నిర్వహించారు. అరిగల సాలమ్మ వారి కుటుంబ సభ్యులు భక్తులకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి శివ దర్శనం చేయించారు. ఆలయాన్ని వివిధ పూలమాలలతో అలంకరణ విద్యుత్ దీపలంకరణ భక్తాదులను ఎంతగానో ఆకట్టుకుంది. పట్టణంలోని గాంధీనగర్, ప్రియాంక నగర్, కొత్తపేట, వైయస్సార్ కాలనీ, చెరువు కట్టపై శివాలయాలతో పాటు చెన్నకేశవ స్వామి గుడి వాసవి గుడి లోని కోట చౌడేశ్వరి దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు అభిషేకాలు పాలాభిషేకం రుద్రాభిషేకం పుష్పాభిషేకమును నిర్వహించారు. చక్రవర్తి థియేటర్ వద్ద గల కాలభైరవ స్వామి ఆలయంలో కూడా శివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

కొత్తచెరువు: మండల పరిధిలోని కేసాపురం రహదారి పక్కన ఉన్న గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన గోవర్ధన్ రెడ్డి ముక్కుబడి ఉన్నందున అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన విచ్చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, టిడిపి నాయకులు వెంకటరమణ అప్ప, గాజుల చంద్రమోహన్, బోయ రాజు, శివ, రామచంద్ర, షరీఫ్, అక్కులప్ప, చెన్నారెడ్డి, చిన్న రాయుడు, వెంకట శివారెడ్డి, పెద్దన్న, నల్లమడ శంకర్, సైకిల్ షాప్ బాబా, మౌలా పాల్గొన్నారు.

గోరంట్ల:పట్టణంలోని మాధవరాయ దేవస్థానం ఆవరణంలో బ్రహ్మకుమారి ఈశ్వరీయ్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ద్వాదశి జ్యోతిర్లింగాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ సరోజా నాగే నాయక్, అగ్రి చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, మాధవరాయ టెంపుల్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, తదితరులు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇండియా పటంలో జ్యోతిర్లింగాలను ప్రదర్శన ప్రారంభించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బలరామ్ గుప్తా,నరసింహులు, శ్రీనివాసులు, కృష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: మండలంలో శనివారం ఉదయం శివాలయాలలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలలో భక్తుల పెద్ద ఎత్తున తరలివచ్చి కాయ కర్పూరం వలపుష్ప తాంబూలాధులు సమర్పించుకున్నారు. ప్రత్యేకంగా కోన కన్వాశ్రమం లోని కోనమల్లేశ్వరునికి ఆలయంలో కనుముక్కల గ్రామంలోని గుమ్మనాతేశ్వరి దేవాలయంలోనూ గుండాలప్ప మల్లేశ్వర స్వామి దేవాలయంలోనూ, మేడాపురం మల్లికార్జున స్వామి దేవాలయం, గురప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు ఆలయాలలో ధ్వజారోహణం, మహా రుద్రాభిషేకం, అనంతరం మంగళహారతి తదుపరి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేయడం జరిగింది.

నల్లమాడ: మండలంలోని వంకర కుంట, రాగాని పల్లి ,నల్లమాడ, గోపేపల్లి, మసక వంకపల్లి, చారుపల్లి గ్రామంలో నెలకొన్న శివాలయాలలో శనివారం ఘనంగా శివరాత్రి మహెూత్సవ వేడుకలు నిర్వహిం చారు. వచ్చిన భక్తాదులకు తీర్థప్రసాదాలు అంద జేశారు.

లేపాక్షి: లేపాక్షిలో మహాశివరాత్రి ఉత్సవాలను పురష్కరించుకుని శనివారం మద్యాహ్నం వేదమంత్రాల నడుమ శివపార్వతుల కల్యాణోత్సవం అత్యంత శోభాయ మానంగా జరిగింది. వేదపండితులు శివపార్వతులకు విశేషంగా పూజలు నిర్వహించి సాంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా వివాహం జరిపించారు. శివపార్వతుల కల్యాణోత్సవం విశిష్టతను గురించి ఆగమికులు సునీల్ వివరించారు. అదేవిధంగా మహాశివరాత్రి పండుగను పురష్కరించుకుని మండలంలోని వివిధ శివాలయాల్లో శివ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అగళి : మండలంలోని శివాలయాల్లో శనివారం శివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఘనంగా పూజలు నిర్వహించారు. స్థానిక శంకరేశ్వర దేవాలయం తోపాటు నరసింహాభూది, ఇనగాలూరు గ్రామాల్లో నెలకొల్పిన ఈశ్వరుని దేవాలయం మధూడి వెలసిన సోమేశ్వర దేవాలయంలో వివిధ పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ముక్కుబడులు తీర్చుకున్నారు. మాఘమాసంలో నెలరో జులపాటు మాఘ స్నానాలు చేసి పూజలు నిర్వహించి శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలతో పూజలు నిర్వహించారు. ఆయా దేవాలయాల్లో శివనామ స్మరణాల తో ఆలయాలు మారుమోగాయి రాత్రికి జాగారణలో భాగంగా ఆలయాల్లో చెక్క భజనలు హారికథ కాలక్షేపం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేపట్టారు.

మజ్జిగ శిబిరం ఏర్పాటు

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రంలో స్థానిక యువకులచే మజ్జిగ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పవిత్ర పర్వదినమైన శివరాత్రి పండుగను పురస్కరించుకొని కోన మల్లేశ్వర స్వామి ఆలయంలో జరిగే కార్యక్రమాలకు వెళ్లే భక్తులకు దాహార్తితీర్చే కార్యక్రమంలో భాగంగా మజ్జిగ శిబిరాన్ని ఏర్పాటు చేసి భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమం నిర్వహించిన యువకులను పలువురు స్థానికులు భక్తులు అభినందించారు.

ఆర్టీసీ కార్మికుల ఫిర్యాదు పైనే విచారణ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ధర్మవరం డిపో ఆర్టీసీ కార్మికులు డిపో మేనేజర్ మోతిలాల్ నాయక్ పై ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ కు పలు ఫిర్యాదులు అందడం జరిగిందని, ఇందు కొరకే డిపోలోని కార్మికులందరికీ విచారించి తగిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిపో పై పలు అవినీతి ఆరోపణలు వస్తున్నాయని, ఎండి ద్వారా విజిలెన్స్ వారు విచారణ చేయాలన్న ఆదేశాల మేరకే తాము రావడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం డిపో మేనేజర్ శ్రీశైలంలో ఆన్ డ్యూటీ లో ఉన్నందున, వారు వచ్చేవరకు పలు కార్మికులతో మరింత విచారణను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-ఓబులదేవర చెరువు: ఓబుల దేవర చెరువు మండల పరిధిలోని కొండకమర్ల నందు శనివారం జనసేన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి విచ్చేసి కార్యాలయం ప్రారంభోత్సవం చేశారని మండల జనసేన పార్టీ కార్యదర్శి మేకల ఈశ్వర్ తెలిపారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఈశ్వర్, కార్యదర్శులు ధనుంజయ, మండల కార్యదర్శి మేకల ఈశ్వర్, నాయకులు కొండబోయిన సతీష్, జై రాము, పూల శివప్రసాద్, మహేష్, పెద్దన్న, నరేంద్ర, చక్రపాణి, శంకర్, సద్దాం, ఉపేంద్ర, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీలో చేరిక.....మండల కేంద్రంలోని కొండకుమర్ల పంచాయతీకి చెందిన అడ్వకేట్ ప్రవీణ్ కుమార్ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో జనసేన పార్టీలో చేరాడు.